
జగిత్యాల: పట్టణంలో ధర్నా చేస్తున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వసంత, బీఆర్ఎస్ శ్రేణులు


కథలాపూర్: మండల కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


మల్లాపూర్: మండల కేంద్రంలో..

# హోరెత్తిన నిరసనలు

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై మండిపడిన బీఆర్ఎస్ శ్రేణులు
- జిల్లా వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు

**కాంగ్రెస్ సర్కారు రైతు భరోసాతో పాటు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ధర్నాలు, రాస్తారోకో చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలు చోట్ల సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.**

జగిత్యాల/ధర్మపురి/సారంగాపూర్/మల్యాల/రాయికల్/ కోరుట్ల/ కథలాపూర్/ మల్లాపూర్/ మేడిపల్లి/వెల్గటూర్/ పెగడపల్లి/ మారుతీనగర్/ఇబ్రహీంపట్నం/గొల్లపల్లి, అక్టోబర్ 20: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, రైతుల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అడుగడుగునా అణచివేస్తున్నదన్నారు. రైతులు అరిగోస పడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ శీలం ప్రియాంక-ప్రవీణ్, బీఆర్ఎస్ అర్బన్ మండలాధ్యక్షుడు తుమ్మ గంగాధర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షుడు వొల్లెం మల్లేశం, రూరల్ మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆనంద్ రావు, పడిగెల గంగారెడ్డి, పూదరి శ్రీనివాస్, చిత్తారి శ్రీనివాస్, గంగారాం, మాజీ సర్పంచ్ బుర్ర ప్రవీణ్ గౌడ్, అర్బన్ మండల యూత్ అధ్యక్షుడు సన్నిత్ రావు, రూరల్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాలే చందు, నాయకులు లక్ష్మి, సులోచన, గోవిందుపల్లె లక్ష్మి, కమలాకర్‌రావు, చింతల గంగాధర్, రవీందర్ రావు, వెంకటేశ్వర్ రావు, కిశోర్, రాజేశ్వర్ రావు, రామకిషన్, మల్లయ్య, రామస్వామి, మోహన్, గాజుల శ్రీనివాస్, నక్క గంగాధర్, రిజ్వాన్, ప్రణయ్, నీలి ప్రతాప్, సుమన్, మనోజ్, మోహన్, మణి, రైతులు పాల్గొన్నారు. సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాల్లో ప్రధాన రహదారులపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని, రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ, నాయకులు మెరుగు రాజేశం, నేరెళ్ల సుమన్ గౌడ్, తేలు రాజు, అనంతుల గంగారెడ్డి, బైరి మల్లేశ్‌యాదవ్, కోల నర్సింహా రెడ్డి, అనుపురం శ్రీనివాస్, బోదాసు రామానుజం, కోనేరు శ్రీనివాస్, సిరం గంగరాజం, దమ్మ బాపయ్య, దర్ల మల్లేశ్, బండారి వెంకటేశ్, లింగారెడ్డి, రవీందర్, బాదినేని వెంకటేశ్, బండారి రవి, శ్రీనివాస్, శివమ్, రవీందర్, సతీశ్, సుధాకర్, మల్కు, జితేందర్, శ్రీనివాస్, ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనిల్, మండల మహిళా అధ్యక్షురాలు స్పందన, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ బర్కం మల్లేశ్, సమన్వయ కమిటీ సభ్యులు కొండపల్కుల రత్నాకర్‌రావు, కొల్లూరి వేణు, కంటే గంగారాం, కౌన్సిలర్లు కాంతారావు, సాయికుమార్, తురగ శ్రీధర్ రెడ్డి, మహేశ్ గౌడ్, మహేందర్, శ్రీరాముల సత్యనారాయణ, అల్లీపూర్ సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, మాజీ ఎంపీటీసీలు మోర విజయలక్ష్మీవెంకటేశ్, మందుల శ్రీను, మాజీ సర్పంచ్ నీరటి శ్రీను, నాయకులు అనుమల్ల మహేశ్, జాన గంగాధర్, సాగర్ రావు, పడాల సత్యం, ఎర్రవేణి తిరుపతి, సాయిరెడ్డి, నీలి రమేశ్, రాంప్రసాద్, సుతారి తిరుపతి, వెంకటేశ్ నాయక్, శ్రీను, జలపతిరెడ్డి, నరేశ్, మహేశ్, సురేశ్, రైతులు పాల్గొన్నారు. మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు బోయినిపల్లి మధుసూదన్‌రావు, సామల్ల దేవరాజం, బద్దం తిరుపతిరెడ్డి, మహ్మద్ అజహర్, కొంక నర్సయ్య, రాజేశ్వర్‌రెడ్డి, అల్లూరి అనిల్‌రెడ్డి, పోతురాజు శ్రీనివాస్, గుడిసె రవి, రామచంద్రారెడ్డి, మిట్టపల్లి దశరథం, తిరుపతిగౌడ్, కొండయ్య, పోతని శ్రీనివాస్, బత్తుల వెంకటేశ్, పోచమ్మల ప్రవీణ్, సంతోష్ పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు చీటి వెంకట్రావు, ఫహీం, దారిశెట్టి రాజేశ్, సజ్జు, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, నర్సారెడ్డి, సదయ్య, భూమయ్య, గంగాధర్, సురేందర్, వినోద్, రమేశ్, రాజ్‌కుమార్, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్లు నేరేళ్ల మోహన్‌రెడ్డి, బద్ధం అంజిరెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, ఆర్బీఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ దేవ మల్లయ్య, మాజీ మండలాధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు బండి లింగస్వామిగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కథలాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టగా, పోలీసులు వచ్చి విరమింపజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మామిడిపెల్లి రవి, గండ్ర కిరణ్‌రావు, కేసరి సాయన్న, శీలం మోహన్‌రెడ్డి, వంగ రవీందర్, ముస్కరి కిరణ్, బాల్క సంజీవ్, పానుగంటి తిరుజానీ, ప్రతాప్ రెడ్డి, సోమ దేవేందర్‌రెడ్డి, నల్ల గంగాధర్, చెల్లపెల్లి అంజయ్య, ఎగ్యారపు లింబాద్రి, చెక్కపెల్లి రాజ్‌కుమార్ పాల్గొన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. పోలీసులు వచ్చి ధర్నాను విరమింపజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, మాజీ ఎంపీటీసీలు మకిలి దాస్, పల్లి అర్జున్, కేడీసీసీబీ డైరెక్టర్ మిట్టపెల్లి రమేశ్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ హైమద్, నాయకులు దేశవేని కృష్ణ, ఉదగిరి ఆదిరెడ్డి, కొండ కిషన్‌గౌడ్, ముక్కెర గంగాధర్, భూమారెడ్డి, నారాయణ గౌడ్, చిట్యాల రాజేందర్, ఎండీ రాజబోస్ పాల్గొన్నారు. వెల్గటూర్, ఎండపల్లి మండల కేంద్రాల్లో రాయపట్నం-కరీంనగర్ రాష్ట్ర రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గాజుల మల్లేశం, ఏలేటి చంద్రారెడ్డి, జూపాక కుమార్, పత్తిపాక వెంకటేశ్, పెద్దూరి భరత్, అనుమాల తిరుపతి, గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, రాజయ్య, రమేశ్, రంగు తిరుపతి, బిడారి తిరుపతి, సంకోజు తిరుమల్, కొప్పుల సురేశ్, పడిదం నారాయణ, సతీశ్, రాజ్‌కుమార్, పడిదం వెంకటేశ్, మేర్గు జానీ, రాజయ్య, అరికిల్ల మహేందర్, సుధాకర్, కుశనపల్లి రవి, మహేశ్ పాల్గొన్నారు. పెగడపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లోక మల్లారెడ్డి, నరేందర్‌రెడ్డి, గంగాధర్, తిరుపతిరెడ్డి, విజయ్, లక్ష్మీనారాయణ, చంద్రారెడ్డి, ఆనందం, మల్లేశం పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలోని శాస్త్రీ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు, రైతులు బైఠాయించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజిరెడ్డి, రైతు బంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, గోపిడి జగన్ మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచులు పీసు తిరుపతి రెడ్డి, బద్దం శేఖర్‌రెడ్డి, ఆకుల రాజిరెడ్డి, కౌన్సిలర్లు కిశోర్, గంగాధర్, బీఆర్ఎస్వై నేత ఒజ్జెల శ్రీనివాస్, నాయకులు భీమనాతి సత్యనారాయణ, రాజాగౌడ్, అంజయ్య, రవి పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ చౌక్ వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ తీగల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నేమూరి సత్యనారాయణ, జగన్‌రావు, కంతం రమేశ్, సురేశ్‌రెడ్డి, తుక్కారాం, పుప్పాల నర్సయ్య, రంజిత్‌రెడ్డి, భూమేశ్, రెబ్బటి రాజేందర్, పురుషోత్తం, చిన్నారెడ్డి, రైతులు పాల్గొన్నారు. గొల్లపల్లిలో రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో చెందోలి ప్యాక్స్ చైర్మన్ మాధవరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రవీందర్, మాజీ ప్రజాప్రతినిధులు శంకరయ్య, జలంధర్, హన్మాండ్లు, రమేశ్, రవి, కిషన్, లింగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మల్యాల: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


రాయికల్: పట్టణంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## రైతులను నమ్మించి గొంతు కోసిన సర్కార్

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

ధర్మపురి, అక్టోబర్ 20: కాంగ్రెస్ సర్కారు రైతులను నమ్మించి గొంతు కోసిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ధర్మపురిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా, నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాటల గారడితో గత ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నదని విమర్శించారు. కాంగ్రెస్ రైతులతో పాటు నిరుద్యోగ యువత, మహిళలు, ఉద్యోగులు, సింగరేణి కార్మికులను మోసం చేసిందన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రాజేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గొల్లపల్లి: మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు


మారుతీనగర్: పట్టణంలో జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు


వెల్గటూర్: మండల కేంద్రంలో..


పెగడపల్లి: మండల కేంద్రంలో..


సారంగాపూర్: మండల కేంద్రంలో..


మేడిపల్లి:మండల కేంద్రంలో..


సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రంలో..


వెల్గటూర్:ఎండపల్లి మండలం రాజారాంపల్లి కూడలి వద్ద..


కోరుట్ల: పట్టణంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## పాత గొడవలతో ప్రాణం తీశాడు

- భూవివాదంలో అన్నను చంపిన తమ్ముడు
- తల్వార్‌తో తల, మొండెం వేరు చేసి దారుణ హత్య
- మల్లాపూర్ మండలం ఓబులాపూర్‌లో ఘటన

మల్లాపూర్, అక్టోబర్ 20: పాత గొడవలను మనసులో పెట్టుకొని అన్నను తమ్ముడు హత్య వేసిన ఘటన మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామ శివారులో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. ఓబులాపూర్ గ్రామానికి చెందిన పల్లపు నర్సయ్య-గంగు దంపతులకు ఏడుగురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మూడో కుమారుడు సాయిలు(34), నాలుగో కుమారుడు చంద్రికి కొన్నేళ్లుగా ఇంటి వద్ద ఉన్న భూమి విషయంలో గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు గ్రామంలో పంచాయితీలు, పరస్పర దాడులు జరుగగా, పోలీస్ స్టేషన్‌లో సైతం కేసులు నమోదయ్యాయి. పాత కక్షలను మనసులో పెట్టుకున్న చంద్రి అన్న సాయిలును హతమార్చాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఆదివారం గ్రామ శివారులోని గోదావరి నది ప్రాంతం వద్ద సాయిలు ఉండగా, పక్కా ప్రణాళికతో చంద్రి తల్వార్‌తో వెళ్లి దాడి చేయడంతో తల, మొండెం వేరు అయ్యింది. ఘటనా స్థలాన్ని మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐ కిరణ్‌కుమార్ పరిశీలించి, హత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. చంద్రితోపాటు మరికొంత మంది కలిసి సాయిలును హత్య చేశారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కాగా, సాయిలుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


పల్లపు సాయిలు (ఫైల్)

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కొడిమ్యాల, అక్టోబర్ 20: మండలంలోని దొంగలమర్రి స్టేజీ వద్ద జగిత్యాల-కరీంనగర్ ప్రధాన రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్యాల మండలానికి చెందిన ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు స్థానికులు తెలిపారు. 108 అంబులెన్సులో జగిత్యాలలోని దవాఖానకు తరలించగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పేర్కొన్నారు.

## రోడ్లు బాగు చేయాలని మహిళల నిరసన

కోరుట్ల, అక్టోబర్ 20: పట్టణంలోని ప్రకాశం రోడ్డు, ఝాన్సీ రోడ్డు, అయిలాపూర్ రోడ్డు కాలనీలోని మహిళలు రోడ్డెక్కారు. తమ కాలనీల్లో గుంతలమయమైన రోడ్లను బాగు చేయాలని కార్గిల్ చౌక్ వద్ద జాతీయ రహదారిపై ధర్నా చేశారు. అంతర్గత రహదారులు దెబ్బతిన్నాయని, అడుగు తీసి వేయాలంటేనే వణుకుపడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వానకాలంలో మద్దుల చెరువు నుంచి తమ కాలనీల్లోకి వరద నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ కాలనీ మహిళలు అమృత, పుష్ప, సరోజన, ప్రమీల, జల, దివ్య, రాజేశ్వరి, రాధ, అర్చన, రాజశ్రీ, లత ఉన్నారు.


కార్గిల్ చౌక్ వద్ద నిరసన తెలుపుతున్న మహిళలు

## ప్రజలను మభ్య పెడుతున్న కాంగ్రెస్

మల్లాపూర్, అక్టోబర్ 20: ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలను కాగితాలతోనే మభ్యపెడుతున్నారని గుండంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత తోట్ల మహేందర్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అభయహస్తం పథకంలో భాగంగా రూ. 500కే సిలిండర్ అందిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలతో జారీ చేసిన తన ప్రొసీడింగ్ పత్రాన్ని గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఆదివారం ఆయన దహనం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ యాదవ్ మాట్లాడుతూ, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ లబ్ధిదారుల ఖాతాల్లో జమకావడం లేదన్నారు.

## బట్టపల్లిలో వేటగాళ్ల అత్యుత్సాహం

- వన్యప్రాణుల వేటకు 11కేవీ విద్యుత్
- గ్రామంలో కరెంట్ సరఫరాకు అంతరాయం

సారంగాపూర్, అక్టోబర్ 20: వన్యప్రాణుల వేటగాళ్లు రెచ్చిపోతున్నారు. వన్యప్రాణులకు షాక్ పెట్టి పట్టుకునేందుకు గ్రామాలకు సరఫరా అయ్యే 11కేవీ విద్యుత్ లైన్‌కు తీగలు తగిలిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి బట్టపల్లి- నేరెల్ల గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల కోసం 11 కేవీ నుంచి వైర్లు అమర్చగా, గ్రామంలో కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అనుమానం వచ్చిన గ్రామస్తులు అటవీ ప్రాంతానికి వెళ్లిచూడగా, గమనించిన వేటగాళ్లు అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. వెంటనే అటవీ, విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం అటవీశాఖ బీట్ అధికారి రవీందర్ నాయక్ గ్రామానికి వచ్చారు. విద్యుత్ వైర్లు అమర్చిన తీరును పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కాగా, అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరాలు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 20: నాగులపేట గ్రామంలో కరీంనగర్ మెడికవర్ దవాఖాన, రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. వైద్యురాలు తేజ గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెడికవర్ దవాఖాన అధికారి గుర్రం కిరణ్, రెడ్డి సంఘం సభ్యులు కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శేఖర్‌రెడ్డి, గంగారెడ్డి, రాక్‌స్టార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల, అక్టోబర్ 20: పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ భవనంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్టార్ చెస్ట్ దవాఖాన వైద్యురాలు డాక్టర్ అలేఖ్య పల్లా 130 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వూటూరి నవీన్, ప్రధాన కార్యదర్శి బొడ్ల జగదీష్, కోశాధికారి పెద్ది శ్రీనివాస్, తదితరులు పాలొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

జగిత్యాల, అక్టోబర్ 20: జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 19న నిర్వహించిన జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అథ్లెటిక్స్ పోటీల్లో కల్లెడ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కుంట వరుణ్ షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ప్రధానోపాధ్యాయురాలు విమల తెలిపారు. విద్యార్థిని ప్రధానోపాధ్యాయురాలితో పాటు పీడీ హారిక, ఉపాధ్యాయులు అభినందించారు.

## వినోద్‌కుమార్‌ను కలిసిన బీఆర్ఎస్ నేతలు


వినోద్‌కుమార్‌తో బీఆర్ఎస్ మండల నాయకులు

కథలాపూర్, అక్టోబర్ 20: కథలాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను జగిత్యాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ జడ్పీ మాజీ అధ్యక్షురాలు దావ వసంత, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, నాంపెల్లి లింబాద్రి, గంగాధర్, ఎండీ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం


రోజా

జగిత్యాల/ కోరుట్ల, అక్టోబర్ 20: కోరుట్ల పట్టణానికి చెందిన న్యాయవాది రాచకొండ రోజా బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆదివారం నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రోజాను బీసీ యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు రాపర్తి రవి, మారిశెట్టి సూర్యప్రకాశ్, బండపెల్లి మల్లీశ్వరి అభినందించారు.

## ఆర్థిక సాయం అందజేత

గొల్లపల్లి, అక్టోబర్ 20: మండల కేంద్రానికి చెందిన కంచర్ల సంతోష్-వర్షిణి దంపతుల కుమారుడు విరాట్ (ఐదు నెలలు) అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా, ఉదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రూ. 5 వేల నగదు అందజేశారు. ఉదయం ఫౌండేషన్ సభ్యులు అంబటి శశిధర్, ఆకుల రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీకి వినతి


జగిత్యాల, అక్టోబర్ 20: జిల్లా కేంద్రంలోని పదో వార్డులో మాదిగ సంఘ భవన నిర్మాణ ప్రారంభించేలా చూడాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని మెగా దళిత యువజన సంక్షేమ సంఘం సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్సీ ఉన్నతాధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా కృషి చేస్తానని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ


బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, అక్టోబర్ 20: జగిత్యాలలోని టీఆర్‌నగర్ మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట కౌన్సిలర్ చాంద్ పాషా, సుధాకర్, ఖాసీం తదితరులున్నారు.

## మున్నూరుకాపు సంఘ కార్యవర్గానికి అభినందన


మున్నూరుకాపు సంఘ కార్యవర్గాన్ని అభినందిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

సారంగాపూర్, అక్టోబర్ 20: బీర్‌పూర్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మండల మున్నూరుకాపు సంఘ కార్యవర్గాన్ని ఆదివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మసర్తి రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ బల్మూరి లక్ష్మణ్ రావు, మున్నూరుకాపు సంఘం సభ్యులు, నాయకుడు కోండ్ర రాంచందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల, అక్టోబర్ 20: పట్టణంలోని మహాత్మా విద్యానికేతన్ పాఠశాల 2000-2001 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు స్థానిక ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. 23 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలిసిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సహ పంక్తి భోజనం చేసి ఉల్లాసంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు ఉన్నారు.


వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు